# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 26 నవంబర్, 2025 | పేజీలు : 06


# బుద్ధవనంలో బుద్ధ ధాతువులు..

### ప్రచారలోపంతో తెలియని వైనం..
### రక్షణ చర్యలు కూడా అంతంత మాత్రమే...



**ప్రజాపక్షం/నందికొండ:** కోట్ల రూపాయలతో అంతర్జాతీయ స్థాయిలో నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనంలో ప్రపంచంలోనే అత్యంత విలువైన వాటిలో పరమ పవిత్రమైన బుద్ధ ధాతువులు అంటే బుద్ధుని శారీరక అవశేషాలు ఉన్నట్లు చాలామందికి తెలియకపోవటం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇవి ప్రధానంగా శ్రీలంక, మయన్మార్, థాయ్‌లాండ్, టిబెట్, కాంబోడియా ఇతర ఆగ్నేయాసియా దేశాలతో పాటు భారతదేశంలోని స్థానికంగా ఉన్న బుద్ధ వనంలో నిక్షిప్తమై ఉన్నాయి. ఇవి 2023న బుద్ధ వనంలోని మహా స్తూపం అంతర్భాగంలో ప్రతిష్టించారు. ఇక్కడ బుద్ధునికి చెందిన ఆరు శారీరక ధాతువులతో పాటు గౌతమ బుద్ధుడుని అనుసరించిన ముఖ్య శిష్యులైన సారీ పుత్ర, మొగ్గలాన, శివాలీ, అనిరుద్ధ, బకుల, ఉపాలి, ఆనంద సహా, దగోన్ అనే ఎనిమిది మంది శిష్యుల దాతువులను కూడా ఇక్కడ నిక్షిప్తం చేశారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని సందర్శించే యాత్రికులకు ఇవి బుద్ధుడు, అతని శిష్యుల దాతువులని ఎవరికి తెలుసు స్థానికంగా ఉన్నవారికే

తరువాయి 2లో

# నా జోనల్‌కు నేనే మహారాణిని

### మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్ జాంతానై.!
### అంతనా ఇష్టరాజ్యం
### నల్లగొండ ఎస్‌సి గురుకులల్లో జోనల్ అధికారిణి తిరుపై ప్రజల ఆగ్రహం
### బదిలీ వివాదంతో కుటుంబంలో దారుణ ఘటన

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** నా జోనల్‌కు నేనే మహారాణిని.. జిల్లా మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ జాంతానై.. అంత నా ఇష్టరాజ్యం... ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎస్‌సి గురుకుల విద్యాసంస్థల్లో జోనల్ అధికారిణి వ్యవహారం ప్రస్తుతం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. కార్యాలయంలో అందుబాటులో ఉండారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ఆదేశాలను పక్కన పెట్టి, ఫోన్‌కు అందుబాటులో లేకుండా, కార్యాలయానికి హాజరు కాకుండా పూర్తిగా ఇష్టానుసార పాలన నడుపుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లాలో పని చేసే ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులకు కూడా జోనల్ అధికారి ఎవరో తెలియని పరిస్థితి నెలకొనడం ఆశ్చర్యకరమని స్థానికులు చెబుతున్నారు.

**బలవంతపు బదిలీతో కుటుంబం దెబ్బతినింది**

జిల్లాలో పనిచేస్తున్న ఒక మహిళ ఉద్యోగినిపై అధికారుల ఎలాంటి ఆదేశాలు లేకుండానే దూర ప్రాంతానికి బలవంతంగా బదిలీ చేసినట్లు సమాచారం. ఈనేపథ్యంలో ఉద్యోగి కుటుంబం తీవ్ర ఒత్తిడికి గురై, ఆమె భర్తకు గుండెపోటు వచ్చి అకాల మరణం సంభవించడంతో ఆ కుటుంబంలో తీవ్ర దిగ్భ్రాంతి నెలకొంది. భర్తను కోల్పోయిన ఆ మహిళ, చిన్న పిల్లలతో రోడ్డుపై పడిన పరిస్థితి చూసి స్థానిక ప్రజలు విచారాన్ని వ్యక్తం చేస్తున్నారు.




**మంత్రి, ఎంఎల్‌ఏ, జిల్లా కలెక్టర్ జోక్యం!**

ఈ ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక మంత్రి, ఎంఎల్‌ఏలు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, ఉద్యోగినిపై అన్యాయం జరగకూడదని, ఆమె అసలు పనిచేస్తున్న స్థానంలోనే కొనసాగించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే,ఆఆదేశాలను పట్టించుకోకుండా జోనల్ అధికారిణి తిరిగి తన ఇష్టానుసార నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఇచ్చిన ఆదేశాలను కూడా బేఖాతరు చేస్తూ కొనసాగుతున్న ఆమె తీరు ఎస్‌సి జోనల్ ఉద్యోగుల ఆందోళనకు కారణమవుతోంది.




# మోగిన నగారా

### మూడు విడతలుగా ఎన్నికలు...

**ప్రజాపక్షం/సూర్యాపేట :** స్థానిక సంస్థల ఎన్నికలకు నగారా మోగింది. పంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్‌ను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. డిసెంబర్ 11న తొలివిడుత, డిసెంబర్ 14న 2వ విడుత, డిసెంబర్ 17న 3వ విడుత ఎన్నికలు జరగనున్నాయి. మొదటి విడుత నామినేషన్లు నవంబర్ 27వ తేదీ నుండి 29 వరకు, రెండవ విడుత నామినేషన్లు నవంబర్ 30వ తేదీ నుండి డిసెంబర్ 2 వరకు, మూడవ విడుత నామినేషన్లు డిసెంబర్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు గడువును విధించారు. నామినేషన్ల దాఖలు గడువు పూర్తి అయిన మరుసటి రోజు స్క్రూటిని నిర్వహించి ఎన్నికల బరిలో ఉన్నవారి పేర్ల జాబితాను అధికారులు విడుదల చేయనున్నారు. మరుసటి రోజు నుండి రెండు రోజుల వరకు ఉపసంహారణకు గడువు ఇచ్చారు.

**గ్రామాల్లో మొదలైన స్థానిక సందడి...**

గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఎవరి నోట విన్నా ఎన్నికల గురించే చర్చించుకుంటున్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల బరిలో తమ అభ్యర్థులుగా ఎవరిని నిలుపాలన్న దానిపై దృష్టిసారించారు. గెలుపు గుర్రాల కోసం అన్వేషణ మొదలు పెట్టారు. ఆశావాహుల్లో ఎవరిని బరిలోకి దింపితే విజయం సాధిస్తారన్న దానిపై లెక్కలు వేస్తున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సుప్రీం కోర్టు ఆదేశాలతో పాత పాత రిజర్వేషన్లను అమలు చేస్తూ అన్ని రిజర్వేషన్లు 50 శాతంకు మించకుండా ఎన్నికలు నిర్వహించేలా

తరువాయి 2లో



# క్రమంగా తగ్గుతున్న రిజర్వాయర్ నీటిమట్టం




# ఎన్నికల విధుల పట్ల అలసత్వం వహించరాదు

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/యాదాద్రి :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఉద్యోగి ఎన్నికల విధుల పట్ల అలసత్వం వహించరాదని, అలసత్వం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఎన్నికల శిక్షణా కార్యక్రమానికి ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని, హాజరు కాని వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఎలక్షన్ విధుల ఎవ్వరికి మినహాయింపులు ఉండవని, ఎలక్షన్ విధుల నుండి మినహాయింపుల కోసం సంప్రదింపులు జరిపిన, ఒత్తిడి చేసినా అట్టివారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని, సిబ్బంది అందరు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.



## మోగిన నగారా...

(మొదటి పేజీ తరువాయి)

ఖరారు చేసింది. 2019 ఎన్నికల నాటి రిజర్వేషన్ రొటేషన్ పద్ధతిలో ఎన్నికల రిజర్వేషన్లను అమలు చేశారు. దీనిలో భాగంగా అధికారులు గత ఆదివారం సెలవు దినమైనా రిజర్వేషన్ల లెక్కను తేల్చి ప్రకటించారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయితీలు ఉండగా గతంలో ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయగా అప్పుడు ఎస్‌సిలకు 91, ఎస్‌టిలకు 111, బిసిలకు 177, జనరల్ కేటగిరికి 107 స్థానాలను అధికారులు కేటాయించారు. ప్రస్తుతం కోర్టు ఆదేశాలతో అధికారులు రిజర్వేషన్ల ప్రక్రియలో మార్పు చేయడంతో ఎస్‌సిలకు 91, ఎస్‌టిలకు 111 స్థానాలు, బిసిలకు 68 స్థానాలు, జనరల్ కేటగిరికి 216 స్థానాలు కేటాయించగా, వీటిలోనే మహిళలకు 202 స్థానాలను కల్పిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేశారు. అధికారులు కొత్తగా ప్రకటించిన రిజర్వేషన్లలో ఎస్‌సి, ఎస్‌టి స్థానాలలో ఎలాంటి మార్పులు లేవు. జిల్లాలోని పాలకవీడు, చివ్వెంల మండలాల్లో బిసిలకు ఒక్క సీటు కూడా కేటాయించలేదు. ఉండగా నడిగూడెం, హుజూర్‌నగర్ మండలాల్లో ఎస్‌టిలకు ఒక్క స్థానం రిజర్వేషన్ దక్కలేదు. గతముతో పోలిస్తే బిసిలకు 3 స్థానాలు పెరుగగా, ఎస్‌సిలకు 6 స్థానాలు తగ్గగా, జనరల్ కేటగిరిలో 14 స్థానాలు పెరిగాయి.

## మత్స్య కారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కొల్‌ముంతల్‌పహాడ్ మాజీ ఎంపిటిసి రమావత్ రాణిరాజు నాయక్‌లు అన్నారు. మంగళవారం వారు మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామ పరిధిలో గల నాగలకుంట, ఎలగలకుంట, సున్నం కుంటలలో 45 వేల చేప పిల్లలను, కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఊరకుంట, ఎర్ర కుంట చెరువులలో సుమారు 50వేల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారులు చేపల విక్రయం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, బొడ్డుపల్లి మల్లయ్య, సీతారాం, చంద్రయ్య, రాజు, లాలు, రమేష్, శంకర్, కొల్‌ముంతల్ పహాడ్ పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలి




**ప్రజాపక్షం/హాలియా:** విద్యార్థులు విద్యతోపాటు క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని హాలియా ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ అన్నారు. మంగళవారం 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నల్లగొండ జట్టుకు ఎంపికైన స్థానిక ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి యోగేందర్ నాయక్‌ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అలాగే రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబులు, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, మహమ్మద్ కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# బుద్ధవనంలో బుద్ధ ధాతువులు

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ దాతువులు ఉన్నట్లు తెలియక పోగా బయటి వ్యక్తులకు తెలియకపోవడంలో ఆశ్చర్యమేమీ లేదు. ఇప్పటివరకు ఒక సూక్ష్మ బుద్ధ ధాతువు మాత్రమే నాగార్జున కొంనాగార్జున కొండ ద్వీపంలోని మ్యూజియంలో నిక్షిప్తమై ఉండగా అది అత్యంత కట్టుదిట్టమైన భద్రతతో ఉన్న ఒక రహస్య లాకర్లో దాగి ఉంటుంది అది కేవలం సిఫార్సు చేయబడిన అత్యంత ముఖ్యమైన వ్యక్తులు వచ్చినపుడు మాత్రమే చూపించడం జరుగుతుంది సామాన్యులకు ఎట్టి పరిస్థితుల్లో చూసే వీలు లేదు అనుమతి లేదు.కానీ బుద్ధ వనంలో అందరికీ అందుబాటులో చూసే వీలున్న ఈ బుద్ధ ధాతువులగురించి ప్రచారం చేయకపోవడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పర్యాటకులకు బుద్ధవనాన్ని చూసేందుకు 100 రూపాయల ప్రవేశ రుసుము తీసుకుంటున్నప్పుడు అక్కడ బుద్ధ ధాతువులు ఉన్నట్లు అవి అత్యంత విలువైన, పవిత్రమైన, ముఖ్యమైన, బుద్ధ ధాతువులు అని అక్కడికి వచ్చే సందర్శకులకు వాటి గురించి తెలియకపోవడం గమనార్హం. అందుకు ముఖ్య కారణం ప్రచార లోపమే బుద్ధ ధాతువుల గురించి పెద్ద మొత్తంలో ప్రచారం కల్పించాల్సిన బాధ్యత బుద్ధ వనం అధికారులు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని వాటివిలువ, గొప్పతనాన్ని అందరికి తెలిసే విధంగా ప్రచారం చేస్తే పర్యాటకులు భారీగా పెరిగే అవకాశం ఉందని బౌద్ధ అభిమానులు కోరుతున్నారు.

### రక్షణ చర్యలు అంతంత మాత్రమే

బుద్ధవనం మహాస్థూపం అంతర్భాగంలో అత్యంత విలువైన గోల్డెన్ పగోడాలో నిక్షిప్తమైన బుద్ధుడు అతని 8 మంది శిష్యుల అవశేషాలను చూసేందుకు సామాన్యులకు సైతం అందుబాటులో ఉండటం వాటికి సరై నరక్షణ వ్యవస్థ లేకపోవడం బాధాకరం. అంతటి అపురూప విలువైన వెలకట్టలేని వస్తువులకు రాత్రి సమయంలో ఒకరు ఇద్దరు సాధారణ సెక్యూరిటీ గార్డులు తప్ప మరే ఇతర రక్షణ వ్యవస్థ లేకపోవడం గమనార్హం. అవి వెలకట్టలేని వస్తువులు కావడం అందరికీ అందుబాటులో ఉండటంతో చోరీకి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నందున వాటికి అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని బౌద్ధాభిమానులు ,స్థానికులు కోరుతున్నారు.

## కోలాహలం మధ్య అట్టహాసంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** డప్పు చప్పుల్లతో పుష్పాలంకరణల నడుమ నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును ఘనంగా ప్రారంభించారు. మంగళవారం మండలంలోని పోరెడ్డి గూడెం గ్రామంలో పోరెడ్డి నర్సిరెడ్డి సత్యమ్మ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలిసి అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత, మహిళ సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అనంతరం స్వయం సహాయక గ్రూప్ సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అమిత్ నారాయణ జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంపీడీవో జీ.వంశీధర్, తాహసిల్దార్ పావని సరోజ, హౌసింగ్ ఏఈ జ్యోతి,గ్రామ కార్యదర్శి రాములు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి సైదిరెడ్డి,ఎన్న ఉపేందర్ రెడ్డి, పోరెడ్డి నరేందర్ రెడ్డి,వీరబోయిన నవీన్, సంఘ బంధం అధ్యక్ష కార్యదర్శులు నర్మద, గ్రామస్తులు విఓఏ కోటిరెడ్డి,గ్రామ పాలన అధికారి రామారావు,నర్మద గ్రామస్తులు పాల్గొన్నారు.

## తల్లి, బిడ్డ ప్రాణాలను కాపాడిన మలక్‌పేట యశోదా వైద్యబృందం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గర్భధారణలో కనిపించే అత్యంత అత్యవసర పరిస్థితుల్లో ప్లాసెంటా అక్రెటా చాలా తీవ్రమైనదని ఈ పరిస్థితిలో ప్లాసెంటా గర్భాశయం లోపలికి బలంగా అతుక్కుపోతుందని డెలివరీ సమయంలో తీవ్రమైన రక్తస్రావం జరిగితే తక్షణ సహాయం అందకపోతే తల్లి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది మలక్పేట్ యశోద ఆసుపత్రి కన్సల్ట్ గైనకాలజిస్ట్ డాక్టర్ లేపాక్షి దాసరి పేర్కొన్నారు. మంగళవారం నల్లగొండలోని మనోరమ హోటల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్లాసెంటా ప్రీవియా, ప్లాసెంటా అక్రెటా, ప్రీ గెస్టేషనల్ డయాబెటిస్, హైపోథైరాయిడిజం, గర్భధారణ సమయంలో హైపర్‌టెన్షన్ వంటి సమస్యలతో బాధపడుతున్న ఊర్మిళ అనే గర్భిణీస్త్రీని సురక్షిత ప్రసవం కోసం రోగి బంధువులు ఆమెను మలక్ పేట్ యశోదా ఆసుపత్రిలో చేర్చారని తెలిపారు. ప్లాసెంటా ప్రీవియాతో కలిసి ఉండటం, ముందు సిజేరియన్, ఇలాంటి సందర్భాల్లో మేము సాధారణంగా వేగంగా సిజేరియన్ హిస్టరెక్టమీ చేస్తాం అన్నారు.




ఈనెల 12న ఎలక్టివ్ లాస్క్సు చేయగా, ప్లాసెంటా పూర్తిగా అతుక్కుపోయి ఉండటం వల్ల సబ్ టోటల్ సిజేరియెన్ హిస్ట్రక్టమీ చేయాల్సి వచ్చిందని మొత్తంగా గర్భాశయాన్ని కూడా తొలగించాల్సి వచ్చిందని తెలిపారు. రక్తస్రావం ప్రమాదం, ఫ్రోజెన్ పెల్విస్ ఉన్నప్పటికీ మా బృందం సకాలంలో సరైన శస్త్రచికిత్స చేసి బిడ్డను కాపాడగలిగామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మలక్‌పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర, డిజిఎం లక్ష్మణ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమాలను తు.చ తప్పకుండా పాటించాలన్నారు. ఎంపీడిఓలు, ఎంపిఓలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మరోసారి అవసరమైన మౌలిక సదుపాయాలు పరిశీలించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్. జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జడ్‌పిసిఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపిడిఓలు, ఎంపిఓలు హాజరయ్యారు.

## క్రమంగా తగ్గుతున్న రిజర్వాయర్ నీటిమట్టం

### రిజర్వాయర్ స్వల్ప ఇన్ ఫ్లో

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో నీటి మట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ఎగువ నుంచి రిజర్వాయర్ కు ఇన్ ఫ్లో లేకపోవడం కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదల కొనసాగిస్తూ ఉండటంతో పాటు ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ ఉండటంతో రిజర్వాయర్ లో నీటిమట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుంది. 590 అడుగులుగా ఉండాల్సిన ప్రాజెక్ట్ గరిష్ట నీటిమట్టం మంగళవారం సాయంత్రానికి గరిష్ట నీటిమట్టానికి ఎనిమిది అడుగుల మేర తగ్గి 582.60 అడుగులుగా ఉన్నది.నీటి నిల్వ సామర్థం 312.0450 టిఎంసిలకు 290.5140 టిఎంసిలుగా ఉన్నది. కుడి కాలువ ద్వారా 9500 క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 4160 క్యూసెక్కులు ఎస్ఎల్‌బిసి ఏఎంఆర్‌పి ద్వారా1800 క్యూసెక్కులు లో క్యూసెక్కుల నీరు ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 12586 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. అయితే ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో గా 15460 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతూ ఉండగా 28046 క్యూసెక్కు ల నీటిని మొత్తం అవుట్ ఫ్లోగా విడుదల చేస్తున్నారు.

## ఆరోగ్య సేవలు సద్వినియోగం



ఎమ్మెల్యే మందుల సామేల్

**ప్రజాపక్షం/నూతనకల్ (మద్దిరాల) :** నూతనంగా నిర్మించిన పల్లె దవఖానా (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)ను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం మద్దిరాల ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని రెడ్డిగూడెం గ్రామములో నూతనంగా నిర్మించిన పల్లె దవఖానాను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాయిని వెంకటేశ్వర్ రావు కుమారులు రాజేశ్వర్ రావు, రామేశ్వర్ రావు 14 గుంటల స్థలం ప్రహరి గోడతో సహా దానం చేయడం అభినందనీయమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సుశాంక్, డాక్టర్ పరమ్యానాయక్, ఏఇ జితేంద్రరెడ్డి, డిపిఓ సిహెచ్ ఉమామహేశ్వరి, భార్గవ్, వి సంజీవరెడ్డి, బి శ్రీనివాసులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్న సాత్విక్



**ప్రజాపక్షం/గుండాల :** అక్టోబర్ 25 నుండి 27 వరకు జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో అండర్ 19 వాలీబాల్ విభాగంలో గుండాల మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థి కొర్న సాత్విక్ ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. సాత్విక్ ఆట తీరును గుర్తించిన క్రీడా నిర్వాహకులు జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కి ఎంపిక చేయడం జరిగింది. ఈనెల 13 నుండి 17వ రకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్సింగాపూర్‌లో జరిగిన జాతీయ స్థాయి అండర్19 బాలుర వాలీబాల్ క్రీడల్లో పాల్గొని ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. రాము, ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు పి.మహేష్, విద్యార్థి సాత్విక్‌లను అభినందించారు.

## మాలధారులకు అన్నప్రసాద వితరణ

ప్రజాపక్షం/కోదాడ : పట్టణ శ్రీఅయ్యప్పస్వామిదేవాయలం లో మాలధారులకు మంగళవారం పట్టణానికి చెందిన తం కోజు కొండాచారి జ్ఞాపకార్థం ధర్మపత్ని గోవిందమ్మ, కుమారుడు వెంకటరంగాచారి, ధర్మపత్ని నళిని, మాలధారుల అన్నప్రసాద వితరణకు రూ.18,116లు అందించారు. ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ తన 18వ మాలధారణను పురస్కరించుకుని కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దాతను ఆలయ కమిటీ వారు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాత కుమార్తె సాయి సాత్విక, కుమారుడు సాయి మణిశంకర్, ఆలయ కమీటి సభ్యులు, గురుస్వాములు, మాలధారులు పాల్గొన్నారు.

## బయోమైనింగ్ ప్లాంట్‌ను పరిశీలించిన మున్సిపల్ జాయింట్ డైరెక్టర్



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేట పట్టణంలో స్వచ్ఛభారత్ మిషన్, అమృత్ 2.0 భాగంగా బాలెంల డంపింగ్ యార్డ్ నందు నిర్వహిస్తున్న బయోమైనింగ్ పనులను పురపాలక పరిపాలన శాఖ జాయింట్ డైరెక్టర్ సిహెచ్ వేణుగోపాల్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి నిర్వహిస్తున్న బయోమైనింగ్ నిర్వహణ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ కమీషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి బయోమైనింగ్ నిర్వహిస్తున్న విధానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, యేనేపల్లి యాదగిరి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించాలి



ఎస్‌పి కె.నరసింహా

ప్రజాపక్షం/సూర్యాపేట : తల్లిదండ్రులు పిల్లల్లో క్రీడల నైపుణ్యాన్ని గుర్తించి నైపుణ్యం ఉన్న రంగంలో ప్రోత్సహించాలని జిల్లా ఎస్‌పి కె నరసింహా కోరారు. మంగళవారం అగర్తల పట్టణంలో జరిగే జాతీయస్థాయి క్రీడా చెస్ పోటీలకు సూర్యాపేట పట్టణానికి చెందిన రాడికల్ చెస్ అకాడమీ విద్యార్థిని మాస్టర్ ఇందిర ఎంపికైన సందర్భంగా చెస్ అకాడమీ నిర్వాహకులు అనిల్ కుమార్ విద్యార్థులతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిశారు. 17 సంవత్సరాల విభాగంలో జాతీయస్థాయి చెస్ క్రీడా పోటీలకు ఎంపికైన మాస్టర్ ఇందిరను ఎస్‌పి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయిలో విజయం సాధించి జిల్లాకు పేరు తేవాలని కోరారు. క్రీడలు మానసిక శారీరక ధృడత్వానికి మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలవైపు దృష్టి సారించాలని సూచించారు.

## బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సైదులుగౌడ్



ప్రజాపక్షం/కోదాడ: తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శిగా కోదాడ మండల పరిధి కాపుగల్లు గ్రామానికి చెందిన కొండా సైదులుగౌడ్‌కు జాతీయ అధ్యక్షులు చెరువు వెంకన్నగౌడ్ నియామక పత్రం అందించిన్నట్లు మంగళవారం సంఘ నాయకులు తెలిపారు.

# బిసిలకు 50 శాతం మంత్రి పదవులు ఇవ్వాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : బీసీ వర్గానికి చెంది న పున్న కైలాష్ నేతకి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి కి బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అన్నారు.మంగళవారం పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పున్నా కైలాష్ నేత కు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి,ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ బీసీలకు 50 శాతం మంత్రి పదవులు కూడా కల్పించాలని కోరారు.అదేవిధంగా రాష్ట్ర కార్పొరేషన్ పదవులు, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అవకాశం కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వారిని వారు కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,



యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, వీరమల్లు నాగరాజ్ గౌడ్, మచ్చ నాగరాజు యాదవ్, పగిళ్ల కృష్ణ, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్, జిల్లా కార్యదర్శి తరునోజు భీష్మాచారి, కర్నాటి మత్స్య గిరి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పట్ల పున:పరిశీలన చేయాలి



ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇటీవల ఆర్‌డిఓ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేసిన రిజర్వేషన్ల ప్రక్రియలో బిసిలకు జరిగిన అన్యాయంపట్ల అధికారులు పున:పరిశీలన చేయాలని బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని ఆర్‌డిఓ కార్యాలయం ముందు బిసి హక్కుల సాధన సమితి, బిసి జేఏసిల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని పలు బిసి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు జరుపుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం 22 శాతం బిసి రిజర్వేషన్‌తో ముందుకెళ్ళాలని నిర్ణయించడం సరైంది కాదన్నారు. ఈ నేపధ్యంలో అప్పటికే బిసిలకు ఎంతో అన్యాయం జరుగుతున్న పుటికి బిసిలు నిరసన తెలియజేస్తూ ఆందోళన కొనసాగిస్తూ జిఓ నెంబర్ 46 ప్రతులను దగ్ధం చేస్తూ తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారన్నారు. మండలంలో 22 గ్రామ పంచాయితీలు ఉండగా కనీసం బిసిలకు ఒక్క స్థానాన్ని కూడా రిజర్వేషన్ ద్వారా కేటాయించలేదని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని మరొకసారి పున:పరిశీలన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్, బిసి నాయకులు పిల్లుట్ల కనకయ్య, చిలక రాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, అవిరెండ్ల నాగేంద్రబాబు, కొండమీది నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితేనే రాష్ట్రము అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశ్యంతో మహిళల కొరకు ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్‌కుమార్ దేశ్ముఖ్ అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని కౌండిన్య గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన హుజూర్‌నగర్ నియోజక వర్గమునకు చెందిన వడ్డీలేని రుణాలు, చీరల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలందరికి నాణ్యమైన చీరలు పంపిణీ చేయడంతో అక్క చెల్లెమ్మలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. హుజూర్‌నగర్ ఆర్‌డిఓ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డివిజన్‌లో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్‌లు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి మహిళలు స్వశక్తిగా ఆర్థికంగా ఎదిగేందుకు స్థలం గుర్తించటం జరిగిందన్నారు. ఇందిరా మహిళా శక్తి పేరిట అందజేస్తున్న చీరలు నాణ్యతతో పాటు ఆకర్షణీయంగా ఉన్నాయని లబ్ధిదా



రులు తెలిపారు. అనంతరం హుజూర్‌నగర్ నియోజక వర్గ పరిధిలోని 7 మండలాలకు చెందిన 2888 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.2.12 కోట్ల వడ్డీలేని రుణాల చెక్కును, ఇందిరా మహిళా శక్తి చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ వివి అప్పారావు, తహశీల్దార్ కవిత, ఎంపిడిఓ సుమంత్, ఏపిఎం అరుణ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# జాతి ఏకీకృతం సాధించుటలో పటేల్ పాత్ర కీలకం





ప్రజాపక్షం/కోదాడ: భారతదేశం సంస్థనాలుగాను, చిన్న, చిన్న రాజ్యాలుగా విడిపోయిన వాటిని ఏకీకృతం చేసి భారతదేశ జాతీయ సమైక్యత సాధించుటలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ కీలకపాత్ర వహించారని కోదాడ డిఎస్‌పి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు మంత్రిత్వశాఖ, మైభారత్, ఎన్ఎస్ఎస్ సంయుక్త జిల్లా యంత్రాంగం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహించిన సర్దార్ వల్లభాయ్‌పటేల్ 150వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన యూనిటీ మార్చ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల విద్యాధికారి ఎం.డి సలీం షరీఫ్ మాట్లాడుతూ పటేల్ స్ఫూర్తితో జాతినిర్మాణంలో యువతను భాగస్వాములు చేయడం ద్వారా వికసిత్ భారత్ 2047ను సాధించవచ్చన్నారు. తొలుత డిఎస్‌పి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించి, అనంతరం యూనిటీ ర్యాలీని ప్రారంభించి పాల్గొన్నారు. కోదాడ పట్టణ బాలుర ఉన్నత పాఠశాల నుండి రంగా థియేటర్ సెంటర్ వరకు విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : మండలంలోని 11 గ్రామ పంచాయితీల పరిధిలో ఉన్నటువంటి పోలింగ్ కేంద్రాలను హుజూర్‌నగర్ పట్టణ ఎస్ఐ బండి మోహన్, ఎంపిడిఓ సుమంత్ రెడ్డి అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని 110 పోలింగ్ కేంద్రాలు 27 లోకేషన్‌ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపధ్యంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు చెప్పారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



ప్రజాపక్షం/గరిడేపల్లి : మంగళవారం గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ కోటి రత్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని రికార్డులను పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వ్యాధి నిరోధక టీకాల కోల్డ్‌చైన్ విధానాన్ని పరిశీలించారు. ఫ్రిజ్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలు అందజేయాలన్నారు. పిల్లలకు అన్ని రకాల టీకాలు సకాలంలో వంద శాతం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, సిహెచ్ఓ లతీఫ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు రాజగోపురానికి శంకుస్థాపన

### ముఖ్య అతిథిగా హాజరుకానున్న రాష్ట్ర మంత్రులు

ప్రజాపక్షం/చింతలపాలెం (మేళ్ళచెర్వు) : మేళ్ళచెర్వు మండల కేంద్రంలోని శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామి దేవస్థానములో రూ.40లక్షల వ్యయంతో (యుఎస్‌డిపి నిధులతో) ఉత్తరం వైపు ఐదు అంతస్తుల రాజగోపురం బుధవారం (నేడు) దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో శంఖుస్థాపన చేస్తున్నట్లు దేవాలయ ఇఓ నాగెల్ల శంభిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శంఖుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగుల సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ, నల్లగొండ ఎంపి కుందూరి రఘువీర్ రెడ్డి, కోదాడ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి, దేవాదాయ శాఖ డైరెక్టర్ హరీష్, కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, దేవాదాయ శాఖ ఆర్‌జెసి రామకృష్ణారావు, ఇఇ దుర్గాప్రసాద్, స్థపతి వల్లి నాయకం, డిఇ శ్రీనివాస్ శర్మ, అసిస్టెంట్ కమీషనర్ భాస్కర్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/మోటకొండూర్ : మోటకొండూరు మండలం తేర్యాల గ్రామ రేషన్ డీలర్ మమత భర్త పంజాల సత్యనారాయణ చనిపోవడంతో వారికి రేషన్ డీలర్ల తరఫున కొంత ఆర్థిక సాయం జిల్లా రేషన్ డీలర్ల సహకారంతో అందజేశారు. ఇందులో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రేషన్ డీలర్ల ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, జిల్లాకోశాధికారి దర్శన్ రెడ్డి, మండల రేషన్ డీలర్ అధ్యక్షులు గంగాదేవి మహేష్, మోటకొండూరు మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్, జట్ట ఉపేందర్, ఉడుత రమేష్, మామిళ్ళ కృష్ణ, అంది నరేష్ మొదలగు రేషన్ డీలర్ పాల్గొన్నారు.

## కూలే దశలో కరెంట్ స్తంభం



### పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాపక్షం/మోతె : కరెంట్ స్థంభం కూలే దశకు చేరుకొని ప్రమాదం పొంచి ఉందని, ఎప్పుడు కూలి ఏం జరుగుతుందోనని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్డులోని రెడ్డి హోటల్ సమీపంలో ఇండ్ల మధ్యలో ఉన్న కరెంట్ స్థంబం నేషనల్ హైవేకు పక్కనే ఉండటంతో పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కరెంట్ స్థంబం చుట్టు సిమెంట్ తేలి ఇనుప సువ్వలు కనిపించడంతో పాటు స్థంబం వంగిపోయి ఇప్పుడా... ఇంకాసేపటికా పడి ప్రమాదం సంభవిస్తుందా అనే విధంగా కరెంట్ స్థంబం తీరు కనబడుతున్నది. ఈ విషయమై మండల విద్యుత్ అధికారులు స్పందించి కరెంట్ స్థంబంను వెంటనే తొలగించి మరొకటి మార్చాలని కోరుతున్నారు. లేకపోతే పెనుప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



ప్రజాపక్షం/గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ పంచాయితీ కార్యదర్శి మౌనిక, మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాంరెడ్డిలు ప్రారంభించి మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్, మూలగుండ్ల సీతారాంరెడ్డి, మాజీ ఎంపిటిసిలు గుండ్ల సత్యనారాయణ రెడ్డి, మూలగుండ్ల సైదిరెడ్డి, గుండ్ల ఆదిరెడ్డి, ఆరె కృష్ణారెడ్డి, మూలగుండ్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు



ప్రజాపక్షంంజ/కోదాడ: మహిళలు ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యానారాయణలు అన్నారు. మంగళవారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీలో వారు పాల్గొని మాట్లాడారు. కోదాడ నియోజవర్గవ్యాప్తంగా 2,713 స్వయం సహాయక సంఘాలకు 2.10 కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేసిన్నట్లు తెలిపారు. కోదాడ డివిజన్ పరిధిలో ఇందిరా మహిళా శక్తి పేరుతో ప్రభుత్వం అందించిన చీరలు పంపిణీ పూర్తి అయ్యిందని, చీరలు నాణ్యంగా ఉండటంతో మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో డిపిఎం లక్ష్మి నారాయణ, ఎంపీడీఓ ఇజాక్‌హుసేన్, జిల్లా సమైఖ్యా అధ్యక్షురాలు సరిత, మహిళ సంఘం సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# దైవ సేవకులకు నూతన వస్త్రాల బహుకరణ



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : సూర్యాపేట పట్టణంలోని మన్నా చర్చ్‌లో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ప్రముఖ వ్యాపారవేత్త గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో సూర్యాపేట నియోజక వర్గంలోని పలు చర్చిలలో సేవ చేస్తున్న దైవ సేవకులకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా గండూరి కృపాకర్ మాట్లాడుతూ గండూరి కుటుంబ సభ్యులము మా కుటుంబం రాజకీయాల్లో రాణిస్తూ వస్త్ర వ్యాపార రంగంలో ఉంటూ సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిత్యం ప్రజల మధ్యలోనే ఉంటామని మంగళవారం మన్నా చర్చిలోని బిషప్ సాల్మన్ రాజ్ సమక్షంలో నియోజక వర్గ దైవ సేవకులకు వస్త్రాలు బహుకరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయనను దైవ సేవకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవ.డాక్టర్ యం ప్రభుదాసు, బిషప్ సాల్మన్‌రాజు, రెవ.డా.జాన్‌మార్క్, బిషప్ దుర్గం ప్రభాకర్, పాస్టర్ ఇంజమూరి గాబ్రియల్, జలగం జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం ఇంటి పన్నులు వసూలే లక్ష్యం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : మున్సిపాలిటీలో 100 శాతం ఇంటి పన్నులు వసూలు లక్ష్యంగా పనిచేయాలనీ మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి సిబ్బందిని కోరారు. మంగళవారం ఆ కార్యాలయంలో ఇంటి పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ కలెక్షన్లపై వార్డు అధికారులు, బిల్ కలెక్టర్‌లతో ఆయన రివ్యూ నిర్వహించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2025–26) ఇంటి పన్నుల మొత్తం డిమాండ్ రూ.2 కోట్ల 76 లక్షల 9 వేలు ఉన్నట్లు ఇందులో రూ.64 లక్షల 55 వేలు వసూలు చేసినట్లు వివరాలు వెల్లడించారు. మిగిలిన రూ.2 కోట్ల 11 లక్షల 54 వేలు నిల్వ ఉన్నట్లు ఇప్పటి వరకు 23.38 శాతం వసూలు అయినట్లు మార్చి 31, 2026 వరకు 100 శాతం లక్ష్యాన్ని ఛేదించాలని వార్డు అధికారులను బిల్ కలెక్టర్‌లను ఆదేశించారు. ఈ సమావేశంలో మేనేజర్ నిర్మల, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్‌లు పి.ఆదిత్య, పి.రాజేష్, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



### మాజీ ఎమ్మెల్యే లింగయ్య

ప్రజాపక్షం/ రామన్నపేట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో బీఆర్ఎస్ సానుభూతిపరులను, కేసీఆర్ అభిమానులను ఏకం చేయాలన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్వేల్లో బీఆర్ఎస్ పార్టీదే హవా అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బందెల రాములు, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, వేమవరం సుధీర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు, ఒంటరి మహిళలకు చేయూత



ప్రజాపక్షం/మోటకొండూరు : మోటకొండూర్ మండల కేంద్రంలోని ఒంటరి మహిళలకు, వృద్ధులకు నిత్యావసర సరుకులను ఎస్సై అశోక్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏసిపి శ్రీనివాస్ నాయుడు, సీఐ శంకర్ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సహాయం చేయడానికి ఎల్లప్పుడూ పోలీసులు అండగా ఉంటామని ఆయన తెలిపారు. ప్రతినెల పది నుంచి పదిహేను మందికి మండలంలోని ఒకటి లేదా రెండు గ్రామాలలోని మహిళలకు నిత్యావసర సరుకులను అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో కూడా జిల్లాలో పనిచేసినప్పుడు ఒంటరి మహిళలకు, వృద్ధులకు తన వంతు సహకారంగా నిత్యావసర సరుకులను అందజేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు భాస్కరుని రఘునాథరాజు స్వామి, బచ్చ శ్రీశైలం స్వామి, ఎగ్గిడి కృష్ణ స్వామి, జీవీలికపల్లి రాములు స్వామి, బోట్ల శంకర్, బాల్ద లింగం, గ్రామపం చాయతీ సెక్రటరీ బుగ్గ సంతోష్ కుమార్, శ్రీశైలం, ఒంటరి మహిళలు వృద్ధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 400 ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ క్యాన్లు పంపిణీ

ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : తాజ్పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసి అన్ని రంగాల్లో ముందు ఉంచుతాం అని తాజా మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో తాజా మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ సొంత నిధులతో 400 ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ క్యాన్లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోనే తాజ్పూర్ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ తాజమాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



ప్రజాపక్షం/చింతలపాలెం : మండలంలోని గుడిమల్కాపురం, తమ్మవరం గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు మంగళవారం ఇందిరమ్మ చీరలను గ్రామ పంచాయితీ కార్యదర్శి అనిత కుమారి, సింగిల్‌విండో చైర్మన్ రంగాచారి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేందుకు మహిళలకు చీరలను పంపిణీ చేస్తుందని చెప్పారు. మండలంలో మొత్తం 5261 మంది అర్హులైన మహిళలకు చీరలు పంపిణీ చేయడం పూర్తి అయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి లక్ష్మారెడ్డి, నాయకులు మార్తాల బాలిరెడ్డి, నాగరాజు, మద్రి రాజేష్, తమ్మవరం మాజీ సర్పంచ్ గడ్డం నర్సిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మల్లేశ్వరి పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా



### మోటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత

ప్రజాపక్షం/మోటకొండూర్ : త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో మళ్లీ తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి బాటలు వేసి జిల్లాలోనే నెంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దటంతో పాటు ఆదర్శ గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని మోటకొండూరు గ్రామ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత తెలియజేశారు. మంగళవారం మోటకొండూరు గ్రామంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో అసాధ్యం అనుకున్న మండల కేంద్రాన్ని సుసాధ్యం చేసుకోగలిగాం గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలను నిర్మించుకున్నామని, ఇచ్చిన హామీలలో 80 శాతం పైగా అమలు చేసుకున్నామన్నారు. గెలిచిన వెంటనే మళ్ళీ ఉచిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తామని హామీ ఇస్తూ మీ ఇంట్లో ఆడబిడ్డగా మీకు ఏ కష్టం వచ్చినా నేను నా కుటుంబం తోడుంటామని ఆమె పేర్కొన్నారు. స్వర్గపురి రథం, అంబులెన్సు ఏర్పాటు చేశారు.

## ప్రత్యేక పశువైద్య శిబిరం

ప్రజాపక్షం/మాడుగులపల్లి: మండలంలోని చెరువుపల్లి గ్రామంలో మంగళవారం ప్రత్యేకంగా పశు వైద్య శిబిరం పశు వైద్యాధికారులుతో నిర్వహించడం జరిగిందని మండల పరిషత్ వైద్యాధికారి ఆర్ వినయ్ కుమార్ తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వికె శర్మ, జిల్లా పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి డాక్టర్ జూలకంటి వెంకట్ రెడ్డి పాల్గొని పశువులను పర్యవేక్షించి పాడి రైతులకు పలు సూచనలు చేశారు.

# సొంతింటి కల నెరవేరేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**ప్రజాపక్షం/వేములపల్లి:** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఇలా త్రిపాఠితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోట్లాది రూపాయలను దండుకోవడానికి సరిపోయిందని ఏ ఒక్క పేదవాడికి ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ఎద్దేవా చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కల నెరవేరింది అన్నారు.ఇప్పటికే ఎన్నికల హామీలల్లో ఉచిత బస్సు, రేషన్ కార్డులు అందించడంతోపాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం,ఒక కాంగ్రెస్ పార్టీకే ఉందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో



సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, తాహసిల్దార్ హేమలత, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, హౌసింగ్ పీడీ రాజకుమార్, హౌసింగ్ ఏఈ సంకీర్తన, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, మాలిక ,కాంతరెడ్డి, రావు ఎల్లారెడ్డి, పుట్టల కురుపయ్య, పల్లవిరయ్య, సోమయ్య, అశోక్, సందీప్, నగేష్, గిరి, వినోద్‌పాల్గొన్నారు.



# లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

**ప్రజాపక్షం/రామన్నపేట:** కార్మికుల హక్కులను కాలరాస్తున్న నూతన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గొరిగె సోములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్లకు ఊడిగం చేసేందుకు కార్మికుల శ్రమను దోచుకునేందుకు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాల రాసేందుకు బీజేపీ నూతన లేబర్ చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. దీని మూలంగా కోట్లాది మంది కార్మికులు ఇబ్బందులు పడ్తారని అన్నారు. వెంటనే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని లేకుంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నకిరేకంటి రాము, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వంగాల మారయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూన్నియన్ మండల అధ్యక్షుడు గాదె ఎల్లయ్య, మోటె అంజయ్య, ఏనుగు నరసింహా, నాగటి అంజయ్య, యాదమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం జరిగేంత వరకు పోరాటం



## బిసి జెఎసి జిల్లా చైర్మన్ రామరాజు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గ్రామ పంచాయతీ ఎన్నికలలో బీసీలను రాజకీయ సమాధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 46కు వ్యతిరేకంగా రాష్ట్ర బీసి జేఏసీ పిలుపుమేరకు మంగళవారం నల్లగొండ పట్టణంలోని గడియారం సెంటర్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ చక్రహరి రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవో నెంబర్ 46 బీసీలకు గుదిబండ లాగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశబోయిన శంకర్ ముదిరాజ్, చొల్లేటి ప్రభాకర్, కాసోజు విశ్వనాథం, నల్ల సోమ మల్లన్న, నకరికంటి కాశయ్య గౌడ్, చొల్లేటి రమేష్, వాడపల్లి సాయిబాబా, నల్ల మదు యాదవ్, గుంటోజు గోవర్ధన్, జెల్లా ఆదినారాయణ, గంజి బిక్షమయ్య నేత, మెరుగు సర్వయ్య, సింగారం మల్లయ్య, కస్తూరి దామోదర్, సింగం సుధాకర్, తరుణ్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు క్రమశిక్షణగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 26 కోట్ల 34 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పీడీలు నల్గొండ జిల్లా పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాలలోని 32 మండలాలో ఉన్న 22వేల 997 స్వయం సహాయక మహిళా సంఘాలకు డిసెంబర్ 2023 నుండి ఫిబ్రవరి 2025 వరకు అందించిన 66 కోట్ల78 లక్షల రూపాయల వడ్డే లేని రుణాల చెక్కును ప్రదర్శించారు. డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి మాట్లాడారు. జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, నల్గొండ నియోజకవర్గంలోని మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**ప్రజాపక్షం/డిండి :** ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటి ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ సమాచారం తెలిసిన వెంటనే గ్రామస్థాయి నుండి అరికట్టాలని సూచించడం జరిగింది. బాల్య వివాహం చేసుకోవడం వలన కళ్యాణ లక్ష్మీ పథకం వర్తించదు అని అన్నారు. ఆడపిల్లలకు చదివే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని బాల బాలికలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్లు మన మండలం మనందరి బాధ్యతగా వహించి శిశు విక్రయాలు, అక్రమ దత్తత, బాల్య వివాహాలు జరగకుండా అధికారులు కలిసి నివారించాలని అన్నారు. డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది జెల్ల అంజలి మాట్లాడుతూ అమ్మాయిలను భారంగా బావించి చాలా మంది తల్లిదండ్రులు వారికి చిన్న వయస్సులోనే పెళ్ళిళ్లు చేస్తుంటారని ఇలాంటివి తమ ప్రాంతంలో జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత బాలల పరిరక్షణ కమిటిలదే అని బాలలపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే తెలిసిన వెంటనే వారిపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని వారిపై కేసు నమోదు చేయించి అరెస్టు



చేయించాలని అన్నారు. కమిటి ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకొని దాన్ని ఎలా ఆపాలన్న దానిపై కార్యచరణ చేయాలని, బాల్య వివాహం జరుగుతున్నదని సమాచారం అందగానే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఐసిడిఎస్, రెవెన్యూ, పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో సూపరిండెంట్ జహీర్‌బేగ్ పంచాయతీ సెక్రటరీ జంగయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రేణుక, రమణ, హైస్కూల్ హెడ్‌మాస్టర్ గీతారెడ్డి, ప్రైమరీ స్కూల్ హెచ్ మాస్టర్ రామారావు, టీచర్లు సత్యవాణి, చంద్రకళ, లావణ్య, పంచాయతీ సెక్రటరీలు, హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

## జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన పట్టణంలోని పలు ఫర్టిలైజర్స్, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. ఎరువుల దుకాణాదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులను విక్రయించనట్లయితే చర్యలు తప్పవన్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో చలి తీవ్రంగా ఉన్నందున రైతులు విత్తనాలు నాటే కార్యక్రమాన్ని ఒక వారం రోజుల పాటు వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో ఏవో సైదానాయక్, సిబ్బంది ఉన్నారు.

# సేవ చేయడంలోనే నిజమైన సంతోషం



## రూ.10వేల ఆర్థిక సాయం అందజేసిన మాజీ సర్పంచ్ అలివేలు

**ప్రజాపక్షం/డిండి :** పేదలకు సేవ చేయడంలోనే నిజమైన సంతోషం కలుగుతుందని బిఆర్ఎస్ తవక్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పొన్నగంటి అలివేలు కృష్ణయ్య అన్నారు. మంగళవారం డిండి మండలంలోని తవక్లాపూర్ గ్రామంలో ఎవరు మరణించిన కుల, మత తారతమ్మం లేకుండా ఆ కుటుంబాలకు ఆర్థిక సహకారం అందిస్తున్నారు. అందులో భాగంగానే ఆపదలో ఉన్న కుటుంబానికి ఆసరాగా ఉండాలని గ్రామానికి చెందిన నారి మల్ల బాలచంద్రి మరణించడంతో ఆ కుటుంబానికి మాజీ సర్పంచ్ పొన్నగంటి అలివేలు కృష్ణయ్య రూ.10వేల ఆర్థిక సాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మడ్డు సుందర్ రెడి, వేముల బాబురావు, జైపాల్, వెంకటేష్, లక్ష్మ మ్మ, మాధవి పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్లతో సాకారం



## ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ :** రాబోయే 3 సంవత్సరాలలో దేవరకొండ నియోజవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలకు పది వేల ఇండ్లు నిర్మించి ఇస్తామని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం ఆయన దేవరకొండ నియోజవర్గ కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నేరేడుగొమ్ము, చందంపేట, చింతపల్లి మండలాలకు చెందిన 5 గ్రామాలలోని 115 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల పట్టాలను పంపిణి చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తున్నదని తెలిపారు. అర్హత ఉండి ఇందిరమ్మ ఇండ్లు రాని లబ్దిదారులకు లాటరీ ద్వారా డబుల్ బెడ్రూం ఇండ్లకు ఎంపిక చేయడం జరిగిందని, ఇల్లు రాకుండా మిగిలిపోయిన వారు నిరాశ పడవద్దని, అనంతరం వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు పంపిణి చేస్తామని తెలిపారు. పట్టణంలో గతంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లలో సరైన వసతులు లేని కారణంగా లబ్దిదారులకు ఇబ్బందులు కలుగుతాయని, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన బడ్జెట్ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్‌కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఐదు గ్రామాలలో 115 మంది లబ్దిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో భాగంగా దేవరకొండ నియోజకవర్గంలో ఇప్పటివరకు 3325 ఇండ్లు గ్రౌండింగ్ పూర్తయి వివిధ దశల్లో ఉన్నాయని, ఇంటి స్థలం లేక కట్టుకోవడానికి అర్హత ఉన్న వారికి డబుల్ బెడ్రూం ఇండ్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్‌కుమార్, డిఎస్పి శ్రీనివాస్‌రావు, సంబంధిత మండలాల తహశీల్దార్లు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు, పిఏసిఎస్ చైర్మన్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం**

స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణిలో భాగంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గానికి సంబంధించి రూ.11.93 కోట్ల రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలు బాగుంటే కుటుంబాలు బాగుంటాయని,



తద్వారా గ్రామాలు, జిల్లా బాగుపడుతుందని పేర్కొన్నారు. గడిచిన 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం వడ్డీలేని రుణాలను ఇవ్వలేదన్నారు. అలాగే నల్గొండలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపు నిర్వహణ కల్పించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో దేవరకొండలో సైతం పెట్రోల్ బంక్‌ను ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రస్తుతం 61వేల మంది స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని, 5వేలకు పైగా సంఘాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్‌కుమార్, ఏపిడి శ్రవణ్‌కుమార్, డిపిఎం వీరయ్య, వివిధ మండలాల ఏపిఎంలు విజయలక్ష్మి , యాదయ్య, జయప్రసాద్, పురుషోత్తం, విజయ్‌కుమార్, నాగలీల, సిసిలు, గ్రామ సంఘం వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నవ భారత నిర్మాణానికి పటేల్ కృషి




**-యూనిటీ మార్చ్ పాదయాత్రను ప్రారంభించిన ఎంపి వద్దిరాజు**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** నవ భారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం సర్దార్ పటేల్ స్టేడియం ఆవరణలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎంపి వద్దిరాజు రవిచంద్ర హాజరై సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐక్యత పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజు మాట్లాడుతూ భారతదేశంలో స్వేచ్ఛ కోసం తపించే వారని ఎన్ని భాషలు మాట్లాడినా, ఎన్ని ప్రాంతాలున్నా మనమంతా ఒకటే నని చాటిచెప్పేవారని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒకటి చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారన్నారు. భారతదేశ ప్రజలను చైతన్య పరిచి ఏక తాటిపై నడిపించిన మహనీయుడు పటేల్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఐక్యత (అప్తాన్ నిర్బార్ భారత్) ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల, మాజీ ఎంఎల్సి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, డివైఎస్‌వో తుంబూరు సునీల్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డా॥ నర్సింగి శ్రీనివాసరావు, గిరిజన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రజని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే సిఎం లక్ష్యం



**శాసన సభ్యులు డా. మట్టా రాగమయి దయానంద్**




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, మహిళలు రైతుల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం వర్ధిల్లుతుందని శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. పట్టణంలోని ఎం.ఆర్ గార్డెన్స్ లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆద్వర్యంలో స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి హాజరై సత్తుపల్లి నియోజకవర్గానికి విడుదలైన రూ.4,67,35,000 చెక్కులను డ్వాక్రా సంఘాలకు అందజేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనంగా రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.304 కోట్ల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు వడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రూ.500 గ్యాస్, ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయన్నారు. మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించిందని తెలిపారు. అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నకేశవరావు, మండల అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమల్ పాషా, పింగుల సామ్యూల్, ఉడతనేని అప్పారావు, జీవన్, సత్తుపల్లి నియోజకవర్గం 5మండలాల తహశీల్దార్ లు, ఎంపిడిఓ లు, ఎంఎస్ లు,ఏపిఎం లు, గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా వ్యవసాయ కూలీల జీవన గమనం




**- మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య**

**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ కూలీల జీవనం ఎంతో ప్రశ్నార్థకంగా ఉందని, రాష్ట్రంలో 55శాతం వ్యవసాయ భూమి కలిగి ఉన్న రాష్ట్రంలో ఆధునీకరణ యంత్రాలతో వ్యవసాయం చేయడం ద్వారా వ్యవసాయ కూలీలు పని దొరకక దుర్భర జీవితం గడుపుతున్నారని మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు, ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు. మండల పరిధిలోని దమ్మాయిగూడెం పొట్లపల్లి శ్రీశైలం నగర్ వేదికగా జరిగిన ఎఐపికేఎంఎస్ అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలో అధ్యక్ష వర్గం ఆర్.శివలింగం, ఎస్ వెంకటేశ్వర్లు, గంట శ్రీను అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 50శాతం వ్యవసాయం భూమి కలిగి ఉన్న రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు పని దొరకపోవడం వ్యవసాయం యాంత్రీకరణ పద్దతిలో చేయడం ద్వారా కూలీలకు సంవత్సరం పొడుగునా పనులు దొరకట్లేదని ప్రభుత్వం కూలీలను ఆదుకోవాలని ఆయన అన్నారు. ప్రతి వ్యవసాయ కూలీకి సంవత్సరానికి రూ.12వేలు ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ శక్తులను ప్రోత్సహిస్తుందని ఆయన దుయ్యబట్టారు. పాలక ప్రభుత్వాలు పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని, లేనిపక్షంలో భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్‌లైన్ ప్రజాపంథా నాయకులు బందెల వెంకయ్య, కమ్మకోమిటి నాగేశ్వరరావు, కూసు అప్పారావు, తిమ్మిడి హన్మంతరావు, ఆరెపల వెంకన్న, సోమనపల్లి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి వెంకటరెడ్డి, ఉన్నం నరేష్, కొల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ స్త్రీ శక్తి నూతన మహిళా సమాఖ్య ఎన్నిక



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు నూతన మున్సిపాలిటీ పరిధిలోని 17 గ్రామ సమాఖ్యలు సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో సమైక్య ఓబి సభ్యులు రిసోర్స్ పర్సన్లు సమన్వయంతో టిఎంసి సుజాత ఆధ్వర్యంలో నూతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన పట్టణ మహిళా సమాఖ్య ఎన్నిక ఐదుగురితో జరిగింది. నూతనముగా ఈ సమాఖ్య పేరు స్త్రీ శక్తి మహిళా సమైక్యగా నామకరణ చేశారు. అధ్యక్షులుగా కంభంపాటి వెంకటలక్ష్మి, కార్యదర్శిగా చింతపల్లి రమణ, కోశాధికారిగా ధరావత్ దివ్య, పెరిక ప్రియాంక సహాయ కార్యదర్శిగా, షేక్ షహనాజ్ ఉపాధ్యక్షులుగా, నూతన పట్టణ స్త్రీ శక్తి మహిళా శక్తి గా ఎంపికయ్యారు. వీరికి త్వరలో బ్యాంకు ఖాతా ప్రారంభించి పట్టణ స్త్రీ శక్తి సమైక్య ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధికి జీవనోపాదులు కల్పనకు రుణాలు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎంసి నరేష్, పర్సనల్ మహిళా సమాఖ్యలు పాల్గొన్నారు. నూతన మహిళా సమైక్యంగా ఎన్నికైన వారందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి



**ప్రజాపక్షం/పెనుబల్లి:** ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్సై వెంకటేష్ అన్నారు. ఎన్నికల కోడ్ అమలు అవుతున్న తరుణంలో పెనుబల్లి మండలం యడ్లబంజర్ గ్రామంలో ఎన్నికల సమయంలో పాటించవలసిన విధానాలను, అలాగే గంజాయి నిర్మూలన, సైబర్ నేరాల పట్ల తదితర వాటిపై మంగళవారం ప్రజలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రజలందరూ అవగాహన కలిగి ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడకుండా ఉండాలని ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ ఉన్నంతవరకు ప్రజలు జాగ్రత్తగా పోలీసు వారి సూచనలను పాటిస్తూ మెలిగి ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సత్యనారాయణ, కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# బస్ డిపోను సందర్శించిన రీజనల్ మేనేజర్



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి బస్ డిపో ను ఆర్.టి.సి రీజనల్ మేనేజర్ ఎ.సరిరాం మంగళవారం సందర్శించారు. పుణ్యక్షేత్రాల దర్శన పేరుతో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని భక్తులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వాముల సౌకర్యార్థం ఖమ్మం రీజన్ పరిధిలో అన్ని డిపోల నుండి బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. అయ్యప్పలు వారు సూచించిన రూట్ ప్రకారం బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. యాత్ర దానం దాతలు ముందుకు వచ్చినట్లయితే ప్రత్యేక బస్సులను ప్రత్యేక అవసరాలు ఉన్నవారికి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సత్తుపల్లి బస్టాండ్ ను పరిశీలించి, గ్యారేజీ సిబ్బందితో సమావేశమయ్యారు. డిపో అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను డిపో మేనేజర్ ఊటుకూరి సునీత కు వివరించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అనేక చర్యలు చేపడుతున్నట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత, అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమౌంట్ తక్షణమే చెల్లించాలి



**ప్రజాపక్షం/వైరా:** వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ట్రైనింగ్ సెంటర్‌ను పిఆర్‌టియుసి మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, వైవి, వైరా మండల శాఖ సందర్శించి పిఆర్‌టియు ఖమ్మం జిల్లా శాఖ చేపట్టబోయే 30 గంటల నిరహార దీక్షను ఉపాధ్యాయులందరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా యలమద్ది వెంకటేశ్వర్లు వైవి మాట్లాడుతూ దాదాపు మూడు దశాబ్దాలకు పైగా ఉపాధ్యాయ ఉద్యోగ వృత్తిలో ఉండి ప్రభుత్వానికి సేవలు అందించి మన జీతం నుంచి కట్ చేసి దాచుకున్నటువంటి ఇన్సూరెన్స్ అమౌంట్, జిపిఎఫ్ అమౌంట్ తక్షణమే చెల్లించాలని, అదేవిధంగా రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల గ్రాడ్యుటీ, పెడింగ్ బిల్లులు, డిఏలను వెంటనే రిలీజ్ చేసి పిఆర్సిని తక్షణమే చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, మండల ప్రధాన బాధ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, అన్నాబత్తుల రమేష్, సూర్యదేవర సురేష్ పాల్గొన్నారు.

# తాజా మాజీ జిల్లా అధ్యక్షులకు సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** జిల్లా కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌ను మంగళవారం వైరా ఎన్‌వీఎస్ గార్డెన్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన వైరా మున్సిపాలిటీ రెండో వార్డు మాజీ కౌన్సిలర్ బత్తుల గీత శ్రీనివాస్‌రావు దంపతులు శాలువా కప్పి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన నూతి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపి అదేవిధంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్‌కు పార్టీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.